క్లుప్తంగా

నేడు వైఎస్ భారతి రాక

తొండూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి ఆదివారం ఇనగలూరు గ్రామానికి ఎన్నికల ప్రచారానికి రానున్నట్లు మండల ఇన్‌చార్జ్ వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఆమెతో పాటు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి, వైఎస్ మధురెడ్డి చిన్నకోడలు కృష్ణచైతన్య ప్రచారం నిర్వహించనున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఘనంగా వేడుకలు



వృద్ధుల మధ్య కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

లింగాల : లింగాల మండలం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వైఎస్ అభిషేక్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇప్పట్ల సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. అదేవిధంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు అందజేశారు. మండల నాయకులు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, ఇప్పట్ల రామనాథరెడ్డి, లింగాల విజయ్‌కుమార్‌రెడ్డి, సిద్దు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ మధురెడ్డి, అభినయ్‌రెడ్డి, సతీష్‌రెడ్డి

తొండూరు : మండల కేంద్రమైన తొండూరులో పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శనివారం తొండూరుకు చెందిన బసిరెడ్డి కృష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆనంద్, మునెయ్యలతో పాటు మరి కొన్ని కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి మండల ఇన్చార్జ్ వైఎస్ మధురెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి, సతీష్ కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, బంగారు మునెయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, రహినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుకాణం ప్రారంభం

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని పార్నపల్లె బస్టాండు సమీపంలో అంకాలమ్మ దేవాలయం వద్ద శనివారం పులివెందుల మున్సిపాలిటీ వైస్ చైర్మెన్, వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి ఎరువుల దుకాణాన్ని ప్రారంభించారు. బోనాల గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనూరాధ దుకాణాన్ని ఏర్పాటు చేశారు.

వేంపల్లె ఒడిలో..

అభివృద్ధి సవ్వడి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

నిలువెల్ల 'శిథిల'గాయాలతో.. కరువు దరువేస్తున్న పల్లెలకు ఓ భరోసా దొరికింది. సరైన సౌకర్యాలు లేక.. అభివృద్ధి మాటే లేక మూగబోయిన పట్టణాల్లో అభివృద్ధి వెల్లి విరిసింది. పల్లెలకు.. పట్టణాలకు దశాబ్దాలుగా పట్టిన గ్రహణం వీడింది. పల్లె ముంగిట ఆర్బీకే ఆవిష్కృతమైంది. రైతు కంట కన్నీరాగింది. పట్టణ సిగలో అభివృద్ధి కిరీటమై నిలిచింది. భావితరాల బంగారు భవితే లక్ష్యంగా విద్యాలయాలు కొత్తగా రూపుదిద్దుకున్నాయి. అభివృద్ధి పనుల కోసం వందల కోట్లు వచ్చి చేరాయి. ఫలితంగా ప్రతి ఇంటా.. ప్రతి చోటా.. సంక్షేమం విరబూసింది... అభివృద్ధి పరుగులు తీసింది. విద్యా వైద్యానికి.. సాగు, తాగు నీటికి మహర్దశ పట్టింది.

సర్వాంగ సుందరంగా వేంపల్లె

- రూ.621కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల కుటుంబాలకు రూ.381.9 కోట్లు లబ్ధి

వేంపల్లె : పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో సంక్షేమం వెల్లి విరిసింది. అభివృద్ధి పరుగులు తీసింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది.. సంక్షేమం ఊసే లేకుండా పోయింది. ఈ ఐదేళ్లలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు నిండగా.. అభివృద్ధి పండగలా సాగింది. ఈ ఐదేళ్లలో మండలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది.

ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులకు నీళ్లు

వేంపల్లె మండలంలోని అన్ని చెరువులకు నీటిని నింపి ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించిన ఈ ప్రభుత్వం రైతన్నల కళ్లల్లో ఆనందం నింపింది. సీబీఆర్ కుడికాలువ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా బక్కన్నగారిపల్లి, అలవలపాడు, గిడ్డంగివారిపల్లె, ముసలిరెడ్డిగారిపల్లె చెరువులకు నీటిని నింపడంతో చివరి ఆయకట్టు భూములకు, పరిసర ప్రాంత రైతులకు లబ్ధి చేకూరింది. మండలంలోని అన్ని చెరువులను కృష్ణా జలాలతో నింపి సాగు, తాగునీటి సమస్య లేకుండా చేస్తుండడం విశేషం.

నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తీసిపోకుండా అన్నిరకాల మౌలిక వసతులను కల్పించింది. రూ.15కోట్లతో జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల భవన నిర్మాణాలను ఏర్పాటు చేశారు. రూ.7.60కోట్లతో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం విశేషం. అదేవిధంగా రూ.20కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 50శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. రూ.34కోట్లతో నూతన పాఠశాల భవనాలు, తరగతి గదులు ఆధునికీకరణ పనులు చేపట్టారు.

ఆర్బీకేల ద్వారా రైతులకు లబ్ధి



గ్రామ సచివాలయం

రైతులకు అన్నివిధాల అందుబాటులో ఉండే విధంగా ప్రతి సచివాలయానికి అనుసంధానంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఇందుకోసం ఒక ఆర్బీకే నిర్మాణానికి రూ.20లక్షలు చొప్పున ఖర్చు చేశారు. గత ప్రభుత్వ పాలనలో విత్తనకాయలు ఎరువులు కావాలంటే వ్యవసాయ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలబడి ఎన్నో అవస్థలు పడేవారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదు.

మరెన్నో అభివృద్ధి పనులు..

వేంపల్లె మండల వ్యాప్తంగా ప్రజలకు తాగడానికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు 20ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో ప్లాంట్‌కు రూ.10లక్షలు చొప్పున మంజూరు చేశారు. రైతుల అభివృద్ధి కోసం రూ.1.20కోట్లతో రైతుబజార్, రూ.2కోట్లతో బీసీ హాస్టల్ భవనం, రూ.1.30కోట్లతో అగ్నిమాపక కేంద్రం, రూ.3 కోట్లతో వైఎస్సార్ మెమోరియల్ పార్కు నిర్మాణం, రూ.2కోట్లతో వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం, రూ.25లక్షలతో ఉద్యానవన అధికారి కార్యాలయం, రూ.22లక్షలతో ప్రాంతీయ పశువైద్యశాల, రూ.2కోట్లతో ఇడుపులపాయలో ఆర్కేవ్యాలీ పోలీస్‌స్టేషన్, రూ.81.79కోట్లతో బీటీ, సిమెంట్ రోడ్ల పనులు పూర్తయ్యాయి. రూ.136.05కోట్లతో కడప, పులివెందుల, గండి ప్రధాన రహదారులు విస్తరణ, సుందరీకరణ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే రూ.92 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణం, రూ.3.02కోట్లతో నూతన ఆర్టీసీ బస్టాండ్, రూ.40లక్షలతో సహకార పరిమితి సంఘం కార్యాలయ నిర్మాణ పనులు సాగుతున్నాయి. పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమూల్ సమన్వయం ద్వారా 14 గ్రామాల్లో 39మంది పాడిరైతుల నుంచి రోజుకు 2550లీటర్ల పాలసేకరణ చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి జరుగుతుండడంతో మండలమంతా ప్రగతి పథంలో నడుస్తోంది.

హైలెవెల్ వంతెనలకు మోక్షం..

రెండు దశాబ్దాల కాలంలో వేంపల్లె మండలంలో వేంపల్లి-అలిరెడ్డిపల్లె గ్రామాల మధ్య పాపాఘ్ని నదిలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి చేశారు. ఆయన అకాల మరణంతో ఆ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఫలితంగా వర్షాకాలం వచ్చిందంటే పాపాఘ్ని నదికి వరదనీరు రావడం .. నది అవతల ఉన్న అలిరెడ్డిపల్లె, ఎగువతువ్వపల్లె, దిగువ తువ్వపల్లె గ్రామాల ప్రజలు, రైతులు మండల కేంద్రమైన వేంపల్లెకు రాలేక చాలా అవస్థలు పడుతుండేవారు. విద్యార్థులు చదువుకునేందుకు చుట్టూ 25కిలోమీటర్లు తిరిగి రావాల్సి ఉండేది. ఆ తర్వాత ప్రభుత్వాలు రూ.33కోట్లతో నిర్మాణ పనులు చేపట్టి 50శాతం పనులు పూర్తిచేసి అర్ధాంతరంగా నిలిపివేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక చకచకా పనులు పూర్తి చేస్తున్నారు. రెండు, మూడునెలల్లో ఈ నిర్మాణ పనులు పూర్తవుతాయని పంచాయతీరాజ్ అధికారులు చెబుతున్నారు.



పాపాఘ్ని నదిలో హైలెవెల్ వంతెన నిర్మాణం

ప్రభుత్వ కార్యాలయాలకు మహర్దశ



తహశీల్దార్ కార్యాలయం

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఐదేళ్లలో మహర్దశ పట్టింది. మండల ప్రజా పరిషత్ సభాభవనం, తహశీల్దార్ కార్యాలయం, ఆర్‌అండ్‌బీ అతిథి భవనం, వ్యవసాయ క్షేత్రాది కార్యాలయాలను అన్ని హంగులతో నూతనంగా నిర్మించారు. అందుకోసం నాలుగు కోట్లు ఖర్చు చేశారు. అలాగే ఒక్కో నిర్మాణానికి రూ.40లక్షలు చిప్పున 15 గ్రామ సచివాలయాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం విశేషం.



ఫైర్ స్టేషన్



ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్



బాలికల వసతి గృహం

చెంతనే వైద్య సేవలు..



విలేజ్ క్లీనిక్

ప్రజలకు నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యం అందించాలని సర్వ హంగులతో వేంపల్లె పట్టణంలో 50పడకల ఆసుపత్రికి నూతన భవనాలను నిర్మించారు. అందుకోసం రూ.9కోట్లు ఖర్చు పెట్టి ఆధునికీకరణ చేశారు. అలాగే తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.1.3కోట్లతో ఆధునీకరణ పనులు చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామ సచివాలయానికి అనుసంధానంగా గ్రామీణుల వైద్యం కోసం 11 వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లను నిర్మించారు. ఇందుకోసం ఒక్కొక్క నిర్మాణానికి రూ.18లక్షల చొప్పున ఖర్చు చేశారు.

• మేనిఫెస్టివల్



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. సంక్షేమం కొనసాగుతుందని సీఎం జగన్ చెప్పడంతో అన్ని వర్గాల్లోనూ ఆనందం ఉప్పొంగింది. ఇక అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, పెన్షన్ల పెంపుపై ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ ఐదేళ్లలో సీఎంగా వైఎస్ జగన్ చెప్పిన వన్నీ చేశాడని.. ఇప్పుడు కూడా చెప్పింది చేస్తాడని నమ్మకంగా అంటున్నారు.

ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా ఉంది



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేసేలా ఉంది. వృద్ధాప్య పింఛన్లు రూ.3000ల నుంచి రూ.3500ల వరకు పెంచడం హర్షించదగ్గ విషయం. వృద్ధులకు, వికలాంగులకు, లబ్ధిదారులందరికి మేలు చేకూరుతుంది. **-కె చెన్నకేశవరెడ్డి, లింగాల**

అన్నివర్గాల ప్రజలకు ఆనందదాయకం



పేద, మధ్యతరగతి వర్గాలకు ఆశాజనకంగా మేనిఫెస్టో ఉంది. విద్యార్థులకు, రైతులకు ఆమోదయోగ్యంగా ఉంది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి మేనిఫెస్టో రూపొందించడం ఎంతో సంతోషించదగ్గ విషయం. ఈ ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందించారు. భావితరాల భవిష్యత్తు కోసం రూపకల్పన చేసిన మేనిఫెస్టో ఇది.

-రామ్మోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మెన్, సింహాద్రిపురం

అందరికి లబ్ధి చేకూరేలా..



రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ రూ.25వేలు జీతం తీసుకుంటున్న ఉద్యోగులకు కూడా ప్రభుత్వ పథకాలు వర్తించేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేయడం ఆనందంగా ఉంది. జగన్ మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఏర్పాటు చేశారు.

- సూరి, ఎస్సీ నాయకుడు, పులివెందుల

వచ్చే ఐదేళ్లలో మరింత అభివృద్ధి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అమలైతే వచ్చే ఐదేళ్లలో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుంది. అన్నివర్గాల ప్రజలను ఆకర్షించే విధంగా మేనిఫెస్టో విడుదల చేశారు. రాబోయే ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని ఇలాగే కొనసాగిస్తే బాగుంటుంది.

- ఆచారి, మాజీ కౌన్సిలర్

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం



పులివెందుల టౌన్: ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



సింహాద్రిపురం: ప్రచారంలో గండ్లూరి వీరశివారెడ్డి తదితరులు



వేంపల్లె: ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దినేష్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి



పులివెందుల టౌన్ : ఇంటింటి ప్రచారంలో వైఎస్ ప్రమీలమ్మ

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ పథకాలను అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలిసి చిన్నకొండారెడ్డికాలనీ, జయమ్మకాలనీ, వాసవికాలనీలలో ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జేసీఎస్ ఇన్‌ఛార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు మిట్టా గంగాలక్ష్మి, చంద్రమోహన్, కోడిరమణ, రంగనాయకులు, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, నాయకులు రాజుల పురుషోత్తంరెడ్డి, మురళీ, రవి, ప్రశాంత్, సిద్దయ్య, సంపత్, హరి, మధు, కొండయ్య పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

సింహాద్రిపురం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి అన్ని వర్గాలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలబడాలని ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి కోరారు. శనివారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని వై కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, విజయరాఘవరెడ్డి, వీరభాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, మహబూబ్ బాషా, దాదావలి, మహబూబ్ బాషా, షేక్షావలి, వెంకటసుబ్బారెడ్డి, రంజిత్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రవీంద్ర, గంగాధర్, వీరాంజి, మారుతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలోని టి.వెలమవారిపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు డా.ఇసి దినేష్‌రెడ్డి, ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించా రు. జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ లతీఫా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు తుషార్ నాగిరెడ్డి, గజ్జల రామ్మోహన్‌రెడ్డి, రుద్రభాస్కర్‌రెడ్డి, ఎద్దుల కరుణాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, ఉమ్మినేని ఓబన్న, రవీంద్రారెడ్డి, అప్పారావు నాయుడు పాల్గొన్నారు.

ప్రజల మేలు కోరే నేతను ఎన్నుకోండి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రజల మేలు కోరేది వైఎస్ జగన్ ప్రభుత్వమేనని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. శనివారం పార్నపల్లిరోడ్డు, దర్గావీధి, నలంద పాఠశాల, రంగనాథ వీధి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవి నాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు కు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కౌన్సిల ర్లు లక్ష్మీప్రసన్న, లక్ష్మిభార్గవి, రాజేశ్వరి, షా హీదా, దేవి, వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి హిమాంబి, మాజీ కౌన్సిలర్ అరుణ, పద్మనాభరెడ్డి, ఎనుముల కిట్టు, రవి, రఫి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారధిని ఆశీర్వదించండి

వేముల : రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని ప్రముఖ వైద్యులు ఇసి. దినేష్‌రెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని కెకె కొట్టాల గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ సాంబశివారెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ బాబ్జాన్, నాయకులు వెంకటనారాయణ, లక్ష్మిశెట్టి, సుబ్బ య్య, శివ, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పుల్లయ్య, సచివాలయ కన్వీనర్ రవీంద్రారెడ్డి, పవన్ విశ్వేశ్వర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించండి

తొండూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలపించాలని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ వైఎస్ మధురెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ సతీష్‌రెడ్డి, తొండూరు మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని తొండూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీరిని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, బంగారు మునెయ్య, రాఘవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, రమేష్, రమణమ్మ ఘనస్వాగతం పలికారు. నాయకులు చెన్నకేశవరెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, బాలమునెయ్య, కిషోర్, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, సర్పంచు లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలనరసింహారెడ్డి, రమణారెడ్డి, గురుమోహన్‌రెడ్డి, శివశంకర్, రమణ, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేయడమే తెలుసు

చక్రాయపేట: ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్‌కు తెలుసని.. మేనిఫెస్టో చూస్తే ఈ విషయం అర్థమవుతుందని మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని కొండవాండ్లపల్లె,కె.రాజుపల్లెల్లో ఆయన తనయుడు వైఎస్ రాహుల్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాదవీ బాలకృష్ణ, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి,సర్పంచు నరసింహులు,జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి,యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు,మాజీ సర్పంచులు మహేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,గండి పాలకమండలి సభ్యుడు మధు, నేతలు జనార్ధన్ రెడ్డి,గంగిరెడ్డి, రామమూర్తి, ప్రతాప్, గంగిరెడ్డి,ఆంజనేయులు ఆచారి,వాసు,రమణారెడ్డి,ఇంద్ర పాల్గొన్నారు.



వేముల: మహిళలకు కరపత్రమిచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్న దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్



తొండూరులో ఇంటింటి ప్రచారంలో వైఎస్ మధురెడ్డి, తదితరులు



చక్రాయపేట: కె.రాజుపల్లెలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న రాహుల్ రెడ్డి,రోహన్

వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

తొండూరు : మండలంలోని భద్రంపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు, మడూరుకు చెందిన ఐదుమంది, సైదాపురానికి చెందిన ఐదుమంది వలంటీర్లు మొత్తం 13 మంది స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను శనివారం ఎంపీడీఓ విష్ణు ప్రసాద్‌కు అందజేశారు. తమపై ప్రతిపక్షాలు కక్షపూరితంగా లేనిపోని ఆరోపణలు చేయడంతో మనస్తాపానికి గురై రాజీనామా చేశామని వారు తెలిపారు.